# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 21 సెప్టెంబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 90




ఆదిలాబాద్ విమానాశ్రయ పనులకు నోడల్ అధికారులు


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## కారు ప్రమాదంలో ఖమ్మం "వైద్యుడు సజీవదహనం".

వేగుచుక్క న్యూస్, సూర్యాపేట:

జిల్లాలోని హైవేపై ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పిల్లలమర్రి సమీపంలో కారు అదుపుతప్పి వంతెన పైన గల డివైడర్ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి కారులో మంటలు చెలరే గగా అందులో ఉన్న వ్యక్తి మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ సాయంతో మంటలను అదుపులోకి తీసు కొచ్చారు. అయితే అప్పటికే మంటల్లో వాహనం పూర్తిగా దగ్ధమవడంతో అందులోని వైద్యుడి మృతదేహం కూడా తీవ్రంగా కాలిపోయినట్లు గుర్తించారు. మృతుడిని ఖమ్మంలోని మమత ఆస్పత్రికి చెందిన న్యూరో సర్జన్ కాసకుర్తి జగదీష్ గా పోలీసులు గుర్తించారు. డాక్టర్ జగదీష్ విద్యార్థి దశలో పిడిఎస్ యు నాయకుడిగా ఉద్యమించారు. వైద్యుడిగా పేద ప్రజలకు ఎంతో మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఖమ్మం వైద్య వర్గాల్లో విషాదం నెలకొంది.

## మోటకొండూరు సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్ మాయం

### రాష్ట్రంలో కరవుకు కాంగ్రెస్ వైఫల్యాలే కారణం

### మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణలు



3లో

రాష్ట్రంలో కరవు పరిస్థితులకు ఎల్‌నినో కంటే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే పెద్ద కారణం. అందుబాటులో నీరు, విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్నా ప్రభుత్వం పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. 22ఏ నిషేధిత భూముల అంశంపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు.

## ఎర్రవల్లి భూములపై ఆందోళన వద్దు

### దళితుల హక్కులు కాపాడతామన్న పొంగులేటి

### దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం.. మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

### దళితులు, గిరిజనుల భూముల జోలికి ప్రభుత్వం వెళ్లదని మంత్రి స్పష్టీకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 20: ఎర్రవల్లి భూముల వ్యవహారం నేపథ్యంలో దళిత రైతుల్లో నెలకొన్న ఆందోళనపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. దళితులు, గిరిజనులకు చెందిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ఉద్దేశం లేదని ఆయన స్పష్టం చేశారు. భూ హక్కులను కాపాడటమే తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. భూ రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి సర్వేలు, హద్దుల నిర్ధారణ వంటి ప్రక్రియలను భూములు లాక్కునే చర్యలుగా భావించవద్దని పొంగులేటి పేర్కొన్నారు. యాజమాన్య హక్కులను స్పష్టీకరించడం,

-మిగతా 2 లో..





## తెలంగాణలో అతి భారీ వర్షాలు

### 23, 24, 25 తేదీల్లో కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 20 : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న రోజుల్లో తీవ్ర వాయుగుండంగా మారనున్న నేపథ్యంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. మంచిర్యాల, కరీంనగర్,

-మిగతా 2 లో..

## పాలమూరును ఎందుకు పూర్తిచేయలేదో చెప్పాలి

### కేసీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి ప్రశ్న

మూడేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తామని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్.. ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆయన పాల్గొన్నారు.



02



## భక్తజన సాగరం.. బడా గణేశ్ ప్రాంగణం

హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రత్యేకత సంతరించుకున్న ఖైరతాబాద్ బడా వినాయకుడి చెంతకు భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో సుమారు 3 లక్షల మంది తరలివచ్చారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.



## వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కోవాలి

### అందుకు పక్కా విధానాలు, కార్యాచరణ ఉండాలని

### రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కోవాలంటే పక్కా విధానాలు, కార్యాచరణ ఉండాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ప్రభుత్వాలు, న్యాయనిపుణులు, ప్రభావిత వర్గాలు కలిసి పని చేస్తేనే సంక్లిష్ట సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవటం సాధ్యమవుతుందని చెప్పారు. 'జాతీయ హరిత ట్రైబ్యునల్' (ఎన్జీటీ) ఆధ్వర్యంలో 'పర్యావరణం, వాతావరణ మార్పుల'పై జరిగిన రెండ్రోజుల అంతర్జాతీయ సదస్సు ముగింపును పురస్కరించుకుని ఆదివారం ఆమె ప్రసంగించారు. ఆహార భద్రత, ఆరోగ్యం, జీవనోపాధిపై వాతావరణ మార్పులు ఎంతో ప్రభావం చూపిస్తాయని చెప్పారు. "గ్రామీణులు, అడవుల్లో నివసించే తెగలు, సన్నకారు రైతులు, మహిళలు, ఇతర దుర్బల వర్గాలను చురుగ్గా భాగస్వాముల్ని చేసేలా కార్య వ్యవస్థ ఉండాలి. మానవ మనుగడలో

-మిగతా 2 లో..

## ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు షాక్ తప్పదు

### కాంగ్రెస్‌కు ఎన్నికను ఎదుర్కొనే సత్తా లేదు

.. కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

దానం నాగేందర్ వినాయకుడితో తనను పోల్చుకోవడంపై బండి సంజయ్ వ్యంగ్యం

ఫామ్‌హౌస్‌ల సందర్శనపై కాంగ్రెస్‌ను టార్గెట్ చేసిన బండి సంజయ్

ప్రైవేటు భూముల్లోకి వెళ్లే అధికారం మీకెక్కడిది?: కాంగ్రెస్‌పై బండి సంజయ్



కరీంనగర్, సెప్టెంబర్ 20: ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికను ప్రస్తావిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి పాలవడం ఖాయమంటూ ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ తమకు ప్రత్యర్థే కాదని, ఉప ఎన్నికను సమర్థంగా ఎదుర్కొనే స్థితిలో ఆ పార్టీ లేదని అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో పలు కార్యక్రమాలకు హాజరైన బండి సంజయ్ అనంతరం మీడియాతో మాట్లాడారు. దానం నాగేందర్

-మిగతా 2 లో..



## బహుజనుల హక్కుల కోసం పోరాడతా

### 'బహుజనుల బాణం' అంటూ కవిత కొత్త నినాదం..

### మోదీ, రేవంత్, కేసీఆర్‌పై పోరాటానికి సిద్ధమని ప్రకటన

### కొడంగల్‌లోని పాంచజన్య సంకల్ప సభలో రాజకీయ వైఖరిపై కవిత స్పష్టీకరణ

### విద్య, మహిళల ప్రాతినిధ్యంపై ప్రభుత్వాలపై ప్రశ్నల వర్షం

కొడంగల్, సెప్టెంబర్ 20: తన రాజకీయ ప్రయాణానికి ఎవరో ఒకరు అండగా నిలిచారన్న ప్రచారాన్ని కల్వకుంట్ల కవిత తోసిపుచ్చారు. దశాబ్దాలుగా అధికార వ్యవస్థకు, విద్యా అవకాశాలకు దూరంగా ఉన్న బహుజన వర్గాల తరఫున తాను గళం వినిపిస్తున్నానని చెప్పారు. ఆదివారం కొడంగల్‌లో నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె తన రాజకీయ దిశను వివరించారు. తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో సామాజిక న్యాయం, యువత,

-మిగతా 2 లో..

వేగుచుక్క

# ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు షాక్ తప్పదు

(మొదటిపేజీ తరువాయి)



ఇటీవల తనను వినాయకుడితో పోల్చుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. వినాయకుడి నిమజ్జనం చివర్లో జరుగుతుందనే విషయం దానం నాగేందర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. అదే సమయంలో దానం నాగేందర్ దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తమకు ఎలాంటి పోటీ ఇవ్వలేదని బండి సంజయ్ పేర్కొన్నారు. ఎన్నికను ఎదుర్కొనే సామర్థ్యం ఆ పార్టీకి లేదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చేపడుతున్న ఫామ్‌హౌస్ పర్యటనలపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన ఫామ్‌హౌస్‌లు ఏమైనా పర్యాటక ప్రాంతాలా అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. ఇతరుల వ్యక్తిగత భూముల్లోకి వెళ్లి పరిశీలనలు చేయడానికి కాంగ్రెస్ నాయకులకు ఏ హక్కు ఉందని నిలదీశారు. ప్రైవేటు స్థలాల విషయంలో కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.



# ఎర్రవల్లి భూములపై ఆందోళన వద్దు

(మొదటిపేజీ తరువాయి)

పాత వివాదాలను పరిష్కరించడం, అర్హులైన భూ యజమానులకు రక్షణ కల్పించడమే ఈ ప్రక్రియ ఉద్దేశమని వివరించారు. ఎర్రవల్లి పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం సర్వే నంబర్ 325కు సంబంధించిన భూములపై రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. 388.05 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి రికార్డుల్లో నమోదైన రైతులకు అధికారులు నోటీసులు జారీ చేసి, తమ వద్ద ఉన్న భూ హక్కు పత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఈ వ్యవహారం మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న భూములపై అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనల తర్వాత తెరపైకి వచ్చింది. ఫామ్‌హౌస్ పరిసరాల్లో సుమారు 700 ఎకరాల భూమి, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని సీఎం ఆరోపించగా, దీనిపై రెవెన్యూ శాఖ స్థాయిలో పరిశీలన కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు భూ సంస్కరణలు, భూ పంపిణీ ద్వారా పేదలకు హక్కులు కల్పించాయని పొంగులేటి తెలిపారు. తెలంగాణలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాలు, గిరిజనులకు 2 లక్షల ఎకరాల పోడు భూములు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని ఆయన పేర్కొన్నారు. గతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పిన కేసీఆర్ హామీని ప్రస్తావిస్తూ ఆయన విమర్శలు చేశారు. భూముల విషయంలో కొందరు కావాలనే అపోహలు సృష్టిస్తూ దళితులను భయపెడుతున్నారని పొంగులేటి ఆరోపించారు. వాస్తవాలను పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు. ప్రభుత్వ భూ సంబంధిత చర్యలు చట్టపరమైన విధానాల ప్రకారమే, పారదర్శకంగా సాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న విద్యార్థి హఠాన్మరణం

## ... దేవి తండాలో విషాదం

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:



జిల్లాలోని ఇందల్వాయి మండలంలో విద్యార్థి పిడుగుపాటుకు దుర్మరణం చెందారు. ఈ సంఘటన ఆదివారం ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిలోని దేవి తాండ పంచాయతీ పరిధిలో జరిగింది. దేవిగాడ్ తండాకు చెందిన బాదావత్ చరణ్(18) వ్యవసాయ పొలం వద్దే ప్రాణాలు కోల్పోయాడానీ ఇందల్వాయి ఎస్సై భూక్య సుమలత తెలిపారు. స్థానికులు, ఇందల్వాయి ఎస్సై సుమలత తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం కావడంతో తన సొంత వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళిన చరణ్ అకస్మాత్తుగా కురిసిన వర్షానికి పిడుగులు తోడు కావడంతో విద్యార్థి చరణ్ వ్యవసాయ క్షేత్రంలోనే ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నా చరణ్ ను హుటాహుటిన జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందినట్లు తెలిసింది. మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుమలత తెలిపారు.

# ఆదిలాబాద్ విమానాశ్రయ పనులకు నోడల్ అధికారులు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్:** ఆదిలాబాద్‌లో విమానాశ్రయానికి సంబంధించి జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ పనులను వేగవంతం చేయడానికి కేంద్రం నోడల్ అధికారులను నియమించినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ వివరాలను 'ఎక్స్' వేదికగా ఆదివారం వెల్లడించారు. "రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పనులను ముందుకు తీసుకెళ్లడానికి రక్షణ, పౌరవిమానయాన మంత్రిత్వశాఖల నుంచి నోడల్ అధికారుల నియామకం జరిగింది. రక్షణ మంత్రిత్వశాఖ పలు మౌలిక వసతులను ఇక్కడ నిర్మించనుంది. సివిల్ టెర్మినల్ తదితర సదుపాయాలను ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయడానికి రాష్ట్రప్రభుత్వం నుంచి కూడా నోడల్ అధికారిని నియమించాలి" అని కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.





# బహుజనుల హక్కుల కోసం పోరాడతా

(మొదటిపేజీ తరువాయి)

మహిళల అంశాలను ప్రస్తావించారు. సభా వేదికపై కవిత మాట్లాడు తూ తనను కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీలకు అనుకూలంగా ఎవరో పంపించారన్న ప్రచారాలను ప్రస్తావించారు. తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తి వదిలిన రాజకీయ ఆయుధం కాదని, బహుజనులు, యువత తరఫున పోరాడే వ్యక్తినని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఎవరైనా సరే.. యువత, బహుజనుల హక్కుల విషయంలో ప్రశ్నించేందుకు వెనుకాడబోనని ప్రకటించారు. ఎలాంటి రాజకీయ కుటుంబ లేదా ఇతర మద్దతు లేకుండానే ఒక మహిళ తన సొంత రాజకీయ ప్రస్థానాన్ని నిర్మించగలదనే విషయాన్ని నిరూపించాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చినట్లు కవిత తెలిపారు. ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కూడా ఆమె విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత పరిస్థితిపై ఆమె ప్రశ్నలు లేవనెత్తారు. అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని పేర్కొంటూ, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఈ పరిస్థితిని ఎందుకు మార్చలేకపోయారని రేవంత్‌రెడ్డి ని ప్రశ్నించారు. మహిళల సామాజిక, రాజకీయ స్థితిగతులపైనా కవిత మాట్లాడారు. దేశవ్యాప్తంగా మహిళలను గొప్పగా ప్రస్తావిస్తున్నప్పటికీ కుటుంబ వ్యవస్థలోనూ, రాజకీయ వ్యవస్థలోనూ వారికి తగిన స్థానం దక్కడం లేదని ఆమె వ్యాఖ్యానించారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఒక్క రాష్ట్రానికే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజను లు, మహిళలు, యువతకు రాజకీయ అవకాశాలు పెరగాలన్నదే తన పోరాటంలో ప్రధాన అంశమని కవిత పేర్కొన్నారు. వారి హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ భాగస్వామ్యం కోసం తన కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు.

# మినీ ఖైరతాబాద్ గణపతి.. "విద్యార్థి అద్వైత్ రెడ్డి" ప్రతిభ.





వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:

నగరంలోని ఆర్యనగర్ కు చెందిన మహిపాల్ రెడ్డి కుమారుడు, విద్యార్థి అద్వైత్ రెడ్డి తన చిన్న చేతులతో, ఎంతో ఓపికగా 6 గంటలు శ్రమించి మట్టి గణపతిని తయారు చేశాడు. మినీ ఖైరతాబాద్ గణపతి రూపంలో తన ప్రతిభను ఎంతో అందంగా చూపించాడు. ప్రస్తుతం ఫోన్, టీవీలకు అతుకుపోతున్న విద్యార్థులకు భిన్నంగా, అద్వైత్ రెడ్డి ఆలోచన, ప్రతిభ ఆదర్శంగా నిలిచాడు.

# పాలమూరును ఎందుకు పూర్తిచేయలేదో చెప్పాలి



## కేసీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి ప్రశ్న

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 20 :** మూడేళ్లలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తామని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్.. ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం వనపర్తి జిల్లా మదనాపురంలో నిర్వహించిన సభలో వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కరివెన వద్ద కుర్చీ వేసుకొని ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పి.. కమీషన్ల కోసం కాళేశ్వరం వెంట పరిగెత్తారని ఆరోపించారు. ప్రజల మధ్య ఉండి వారి కోసం పనిచేసి తాను ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, కేటీఆర్ మాత్రం తన తండ్రి కేసీఆర్ పేరు చెప్పుకొని ఎమ్మెల్యే అయ్యారని ఎద్దేవా చేశారు. జిల్లాలో రహదారుల అభివృద్ధికి రూ. 1,600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో కరవు వచ్చిందని, జూరాల ప్రాజెక్టు రైతులు ఆందోళన చెందొద్దని, సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. తాగునీటి అవసరాల దృష్ట్యా నీటి నిల్వలు అందుబాటులో ఉంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి ఆలయం వద్ద ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. గత భారాస ప్రభుత్వం పాలమూరు–రంగారెడ్డి పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడా నాయకులు రైతుల కోసం మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.



# తెలంగాణలో అతి భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో అక్కడక్కడ 10 సెం.మీ.పైన వర్షాలు కురిసే అవకాశాలున్నాయంటూ ఈ జిల్లాలకు 'ఆరెంజ్' రంగు హెచ్చరికలు.. మిగిలిన జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని 'పసుపు' రంగు హెచ్చరికలు జారీ చేసింది. సోమ, మంగళవారాల్లో ఉత్తర, దక్షిణ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని సూచించింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో శనివారం ఏర్పడిన అల్పపీడనం 22వ తేదీ నాటికి తీవ్ర వాయుగుండంగా మారనుంది. పశ్చిమ-వాయవ్య దిశలో ప్రయాణిస్తూ 23వ తేదీ ఉదయం నాటికి ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాల సమీపానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో 13.7 సెం.మీ నమోదైంది. ఇదే జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లిలో 9.9, కోడేరు మండలంలో 8.4 సెం.మీ కురిసింది. సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, రంగారెడ్డి, జగిత్యాల, నారాయణపేట, వనపర్తి, ములుగు, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల ఓమోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. కాగా, కరీంనగర్‌లో ఆదివారం మధ్యాహ్నం అరగంట పాటు వర్షం దంచికొట్టింది.



# వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కోవాలి

(మొదటిపేజీ తరువాయి)

వేర్వేరు స్థాయిల్లో అసమతౌల్యాలకు వాతావరణ మార్పులు కారణమవుతాయి. జీవ వైవిధ్యాన్ని కోల్పోవడం, జల వనరుల క్షీణత, అడవుల క్షీణత వంటివన్నీ దీనితో ముడిపడినవే. మన సంప్రదాయ పద్ధతులు, స్థానిక తెగల అనుభవాలు ఉపయోగించుకుని వాతావరణ మార్పులకు కొంతమేర కళ్లెం వేయవచ్చు. వాటిని బలోపేతం చేసేలా ప్రజలు కేంద్రంగా ముందుకు వెళ్లాలి. అడవుల విస్తీర్ణాన్ని పెంచడం దీనిలో కీలకం. తద్వారా జీవ వైవిధ్యం సాధ్యమవుతుంది. అడవుల పెంపకం అంటే మొక్కలు నాటడం ఒక్కటే కాదు.. ఆరోగ్యకర, సుస్థిర పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరించడం" అని ముర్ము చెప్పారు. "నా చిన్నతనంలో మా నాన్న ప్రతిరోజూ సమీప అటవీ ప్రాంతానికి వెళ్లి కట్టెలు తెచ్చేవారు. ఎండిన చెట్టును నరకాల్సి వచ్చినా ముందుగా దానికి వినమ్రంగా క్షమాపణ చెప్పేవారు. అలా ఎందుకు చేస్తారని నేనోసారి అడిగారు. పండ్లు, పూలు, గాలి, నీరు వంటివి ఇచ్చిన చెట్టులో భాగమే ఆ కర్రలు అని, కాలంచెల్లి ఎండిపోయినా అవి మనకు ఉపయోగపడుతున్నాయని ఆయన చెప్పారు. భూమిని దున్నేటప్పుడూ ఆయన భూమాతకు ప్రణమిల్లేవారు. భూమివల్లే మనం ఏ ఉత్పత్తులనైనా పొందుతున్నామని చెప్పేవారు. బతుకు.. బతకనివ్వు అనే దానిపై మాకెంతో నమ్మకం" అని ముర్ము వివరించారు. ఇలాంటి వినమ్రత మన సంస్కృతిలోనే ఉందని చెప్పారు.

# విండీస్ జట్ల ప్రకటన



న్యూఢిల్లీ సెప్టెంబర్ 20 :

భారత్‌లో పర్యటించే తమ వన్డే మరియు టీ20 జట్లను క్రికెట్ వెస్టిండీస్ శనివారం అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 18 వరకు ఇరు జట్ల మధ్య మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్ జరగనుంది. రెండు జట్లకూ షాయ్ హోప్ కెప్టెన్‌గా వ్యవహారించనుండగా, గాయం నుంచి పూర్తిగా కోలుకున్న ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ వన్డే జట్టులోకి పునరాగమనం చేశాడు. విస్ఫోటక బ్యాటర్ షిమ్రాన్ హెట్మెయర్‌ను కేవలం టీ20లకే పరిమితం చేయగా, సీనియర్ ఆల్‌రౌండర్ జాసన్ హోల్డర్‌కు ఈ పర్యటన నుంచి విశ్రాంతి కల్పించారు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేసిన యువ ఓపెనర్ కమిల్ పూరన్‌కు తొలిసారిగా టీ20 జట్టులో చోటు దక్కింది. కాగా, అకీమ్ ఆగస్టే స్థానంలో జ్యువెల్ ఆండ్రూ వన్డే జట్టులోకి ఎంపికయ్యాడు. 2027 వన్డే ప్రపంచకప్ మరియు 2028 టీ20 ప్రపంచకప్‌ల కోసం బలమైన తుది జట్టును నిర్మించేందుకు భారత పర్యటన ఎంతగానో దోహదపడుతుందని జట్టు ప్రధాన కోచ్ డారెన్ సామీ వెల్లడించారు. పర్యటన కోసం వెస్టిండీస్ ఆటగాళ్లు సోమవారం కరేబియన్ దీవుల నుంచి బయలుదేరి సెప్టెంబర్ 23న తిరువనంతపురం చేరుకోనున్నారు.




## (స్పోర్ట్స్)ఆసియా క్రీడల్లో భారత మహిళల విజయం

ఐచి-నాగోయా సెప్టెంబర్ 20 :

ఏషియన్ గేమ్స్ 2026లో భారత మహిళల హాకీ జట్టు శుభారంభం చేసింది. ఆదివారం గిఫు ప్రిఫెక్చురల్ గ్రీన్ స్టేడియంలో ఉజ్బెకిస్థాన్‌తో జరిగిన తొలి గ్రూప్ మ్యాచ్‌లో భారత జట్టు 19–0 గోల్స్ భారీ తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారత క్రీడాకారులు ప్రత్యర్థి జట్టుకు కోలుకునే అవకాశం ఇవ్వలేదు. భారత జట్టు విజయంలో దీపిక ఎనిమిది గోల్స్‌తో అత్యుత్తమ ప్రదర్శన కనబరచగా, ఇషిక మూడు, నవనీత్ కౌర్ రెండు, లాల్‌థంత్లువాంగి రెండు గోల్స్ సాధించారు. లాల్‌రెమ్‌సియామి, బాల్జీత్ కౌర్, నేహా, సాక్షి రాణా తల ఒక గోల్ చేశారు. మ్యాచ్ ఆరో నిమిషంలో లాల్‌రెమ్‌సియామి గోల్‌తో పాయింట్ల ఖాతా తెరవగా, తొలి రెండు క్వార్టర్లు ముగిసేసరికి భారత్ 5–0 ఆధిక్యంలో నిలిచింది.



## స్మృతి మంధాన రికార్డునాగోయా

న్యూఢిల్లీ సెప్టెంబర్ 20 :

భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన టీ20 అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. అంత ర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచి, పురుషుల మరియు మహిళల క్రికెట్ విభాగాల్లో ప్రపంచ రికార్డును తన పేరిట నమోదు చేసుకుంది. ఆసియా క్రీడల్లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్ పోరులో ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగిన మంధాన కేవలం 19 బంతు ల్లోనే 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 37 పరుగులు సాధించింది. ఈ సంచలన ఇన్నింగ్స్ ద్వారా న్యూజిలాండ్ మాజీ దిగ్గజం సూజీ బేట్స్ పేరిట ఉన్న 4,758 పరుగుల రికార్డును ఆమె అధిగమించింది. తాజా ప్రదర్శనతో స్మృతి మంధాన తన టీ20 కెరీర్‌లో 171 ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 4,788 పరుగులతో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో సూజీ బేట్స్ రెండో స్థానంలో ఉండగా, పురుషుల విభాగంలో అత్యధిక పరుగులు చేసిన పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజం 4,596 పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

## తకుమి హోజో స్వర్ణంనాగోయా



సెప్టెంబర్ 20 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి)

ఆసియా క్రీడలు 2026లో ఆతిథ్య జపాన్ అథ్లెట్ తకుమి హోజో అద్భుత ప్రదర్శనతో మెరిశారు. పురుషుల వ్యక్తిగత ట్రైథ్లాన్ విభాగంలో ఆయన ఆకట్టుకునే ప్రతిభను కనబరిచి తమ దేశానికి మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని అందించారు. అత్యంత ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా సాగిన ఈ పోటీలో హోజో ఆద్యంతం ఆధిక్యాన్ని ప్రదర్శించి అగ్రస్థానంలో నిలవడమే కాకుండా, జపాన్ కీర్తిని విశ్వవేదికపై సగర్వంగా నిలబెట్టారు. ఈ ట్రైథ్లాన్ ఈవెంట్లో భాగంగా అథ్లెట్లు 750 మీటర్ల ఈత, 20 కిలోమీటర్ల సైక్లింగ్ మరియు 5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి అత్యంత కఠినమైన మూడంచెల విభాగాలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ సవాళ్లన్నింటినీ సమర్థవంతంగా అధిగమించిన తకుమి హోజో కేవలం 52 నిమిషాల 56 సెకన్ల వ్యవధిలోనే లక్ష్యాన్ని చేరుకుని విజేతగా నిలిచారు. కాగా, ఈ విభాగంలో చైనా అథ్లెట్ రజత పతకాన్ని కైవసం చేసుకోగా, కజకిస్తాన్ ప్రతినిధి కాంస్య పతకంతో సరిపెట్టుకున్నారు.



## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత హోదా

దుబాయ్ సెప్టెంబర్ 20 :

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్లు అసాధారణ ప్రదర్శనతో తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. మూడు ప్రధాన ఫార్మాట్లలో రెండింటిలోనూ భారత ఆటగాళ్లే నంబర్-1 స్థానాల్లో నిలిచి ప్రపంచ వేదికపై దేశ కీర్తిని పెంచారు. వన్డే ఫార్మాట్‌లో భారత యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానాన్ని విజయవంతంగా నిలబెట్టుకోగా, భారత స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా టాప్ ర్యాంకింగ్స్‌లో కొనసాగుతున్నారు. ఇక అత్యంత వేగవంతమైన టీ20 ఫార్మాట్ లో వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ప్రపంచ నంబర్-1 బ్యాటర్‌గా తన హవా కొనసాగిస్తుండగా, యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మ రెండో స్థానంలో నిలిచాడు. మరోవైపు సుదీర్ఘమైన టెస్టు క్రికెట్ ఫార్మాట్‌లో ఇంగ్లండ్ యువ సంచలనం హ్యారీ బ్రూక్ అగ్రస్థానంలో నిలవగా, స్టీవ్ స్మిత్, జో రూట్ తదుపరి స్థానాల్లో ఉన్నారు.



# భారత మహిళల జట్టు ఫైనల్‌కునాగోయా

సెప్టెంబర్ 20 :

ఆసియా క్రీడల్లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత మహిళల క్రికెట్ జట్టు వరుస విజయాలతో చెలరేగుతూ దర్జాగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన రెండో సెమీఫైనల్ పోరులో బంగ్లాదేశ్‌పై 114 పరుగుల భారీ తేడాతో అలవోక విజయం సాధించి పసిడి పతక పోరుకు అర్హత సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్దేశించిన 196 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ జట్టు తీవ్రంగా తడబడి కేవలం 81 పరుగులకే ఆలౌటైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియాకు ఓపెనర్లు స్మృతి మంధాన (37), షఫాలీ వర్మ శుభారంభం అందించారు. మంధాన ఔటైన తర్వాత మైదానంలో విరుచుకుపడిన షఫాలీ వర్మ కేవలం 49 బంతుల్లో 3 ఫోర్లు, 9 సిక్సర్లతో 100 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి తుఫాన్ శతకం తో చెలరేగింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (40) తోడుగా నిలవడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగుల భారీ స్కోరు సాధించిం ది. అనంతరం 196 పరుగుల లక్ష్యం తో బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌ను భార త బౌలర్లు దీప్తి శర్మ (3/7), నంది ని శర్మ (3/25)లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో వణికించారు.

# ఆసియా క్రీడల్లో భారత్ బోణీనాగోయా




సెప్టెంబర్ 20 :

ఆసియా క్రీడలు 2026 ప్రారంభ రోజే భారత అథ్లెట్లు ఆకట్టుకునే ప్రదర్శనతో పతకాల ఖాతా తెరిచారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో భారత షూటర్లు రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఇలవేనిల్ వలరివన్, సోనమ్ మస్కర్, విదర్శ వినోద్ లతో కూడిన భారత బృందం అద్భుత ప్రతిభతో రెండో స్థానంలో నిలిచి దేశానికి తొలి పతకాన్ని అందించింది. మరోవైపు మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (ఎంఎంఏ) క్వార్టర్ ఫైనల్లో విజయం సాధించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లిన సుచిక, ఈ క్రీడలో భారత్‌కు చారిత్రాత్మక పతకాన్ని ఖాయం చేసిం ది. హోరాహోరీగా సాగిన పూల్ మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఉజ్బెకిస్తాన్‌ను 19-0 గోల్స్ తేడాతో చిత్తు చేసి శుభారంభం చేసింది. అయితే వుషు పురుషుల ఫైనల్లో సూరజ్ సింగ్ 11వ స్థానంతో సరిపెట్టుకోగా, టెక్‌బాల్ మహి ళల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ కాంస్య పతక పోరులో భారత క్రీడాకా రులు ఓటమి పాలై నిరాశపరిచారు.

## మోటకొండూరు సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్ మాయం

మోటకొండూరు:కాంగ్రెస్ పాలనతో ప్రజలకు ఎలాంటి లాభం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో భారాసలో చేరికల సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కరెంట్ కోతలపై వాస్తవాలు
తెలుసుకునేందుకు మోటకొండూరులోని విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. “లాగ్‌బుక్‌లను అధికారులు ముందుగానే మాయం చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఎందుకు లాగ్‌బుక్‌లను మాయం చేసింది? సాగుకు ఆరు నుంచి ఏడు గంటలు సరఫరా కావడం లేదు. తరచూ ట్రిప్ అవుతోంది. విద్యుత్తు సరఫరాపై స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సబ్‌స్టేషన్ల వద్దకు వచ్చి సమాధానం చెప్పాలి. రాష్ట్రంలో కరవు పరిస్థితులకు ఎల్‌నినో కంటే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే పెద్ద కారణం. అందుబాటులో నీరు, విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్నా ప్రభుత్వం పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. 22ఏ నిషేధిత భూముల అంశంపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. అజీజ్‌నగర్ భూములకు సంబంధించిన వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో, ఆదాయపు పన్ను రిటర్నుల్లో చూపించాం. మా ఆస్తులు, కాంగ్రెస్ నేతల ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న కాంగ్రెస్ నేతల ఇళ్లపై చర్యలు తీసుకోవాలి. ఎంపీలు రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ఆరు గ్యారంటీల అమలు కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి వద్దకు యాత్రలు చేయాలి’ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద భిక్షమయ్యగౌడ్, పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, నాయకులు కర్నె ప్రభాకర్, క్యామ మల్లేశ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బండ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## 'జైలర్ 2' నుంచి ఎస్.జే. సూర్య క్యారెక్టర్ ప్రోమో విడుదల..

**చెన్నై సెప్టెంబర్ 20 :**

సూపర్‌స్టార్ రజినీకాంత్, దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'జైలర్ 2' నుంచి మేకర్స్ కీలక అప్‌డేట్ విడుదల చేశారు. ఈ చిత్రంలో వైవిధ్యమైన నటుడు ఎస్.జే. సూర్య భాగమైనట్లు ప్రకటి స్తూ, ఆయన పాత్రకు సంబంధించిన క్యారెక్టర్ ప్రోమోను సన్ పిక్చర్స్ సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ సినిమాలో ఎస్.జే. సూర్య 'బోధి' అనే అత్యంత శక్తివంతమైన, స్టైలిష్ పాత్రలో కనిపిస్తున్నారు. ప్రోమోలో ఆయన కారు దిగి వచ్చే విధానం, స్వాగ్ మరియు మేనరిజమ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు కుంటు న్నాయి. రజినీకాంత్ (ముత్తువేల్ పాండి యన్) ఎస్.జే. సూర్యతో తలపడటం ఇదే తొలిసారి కావడంతో ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిరుధ్ రవిచం ద ర్ అందించిన నేపథ్య సంగీతం ప్రోమోకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



## రవితేజ, వివేక్ ఆత్రేయ సినిమాలో ప్రియాంక మోహన్

**ముంబై సెప్టెంబర్ 20 :**

'ఇరుముడి' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద రూ. 250 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి చారి త్రాత్మక హిట్ అందుకున్న మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వివేక్ ఆత్రేయ కాంబి నేషన్‌లో ఒక హారర్-కామెడీ చిత్రానికి శ్రీకా రం చుట్టిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఒక క్రేజీ అప్‌డేట్ వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రవితేజ సరసన కథానాయికగా 'ఓజీ' బ్యూటీ ప్రియాంక అరుళ్ మోహన్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం.పవన్ కళ్యాణ్ 'ఓజీ' చిత్రంలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియాంక మోహన్, గతంలో వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో 'సరిపోదా శనివారం' సినిమాలో నటించారు. ఇప్పుడు రవితేజతో తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటంతో ఈ ఫ్రెష్ కాంబినేషన్‌పై ఆసక్తి నెలకొంది. రవితేజ తన కెరీర్‌లో పూర్తిస్థాయి హారర్-కామెడీ జానర్‌ను టచ్ చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. కాగా, 'ఇరుముడి' భారీ విజయం తర్వాత రవితేజ తన పారితోషికాన్ని రూ. 40 కోట్ల నుంచి రూ. 50 కోట్లకు పెంచినట్లు టాక్ నడుస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.





## రూ. 1000 కోట్ల క్లబ్‌లో మమితా బైజు

**ముంబై సెప్టెంబర్ 20 :**

చిత్ర పరిశ్రమలో భారీ బడ్జెట్ సినిమాలు తరచుగా ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోతున్న సమయంలో, కంటెంట్ ఉన్న చిత్రాలు సంచలన విజయాలను సాధిస్తున్నాయి. ఈ క్రమంలో దక్షిణా ది సినీ రంగంలో వరుస విజయాలతో దూసుకు పోతున్న యువ నటి మమితా బైజు కొత్త రికార్డు సృష్టించింది. తక్కువ సమయంలోనే తను నటిం చిన ఐదు సినిమాలు ఏకంగా రూ. 1000 కోట్లకు పైగా బాక్సాఫీస్ వసూళ్లను సాధించడంతో ఆమె బాక్సాఫీస్ వద్ద కనీస గ్యారెంటీ నటిగా నిలిచింది. 2017లో 'సర్వోపరి బాలక్కరన్' చిత్రంతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన మమితకు 'ప్రేమలు' చిత్రం వ్యాప్తంగా గుర్తింపును తెచ్చిపెట్టింది. ఈ సినిమా రూ. 130 కోట్లు రాబట్టగా, 'డ్యూడ్' చిత్రం రూ. 100 కోట్లకు పైగా వసూలు చేసింది. అలాగే తమిళ స్టార్ హీరో విజయ్ సరసన నటిం చిన 'జననాయకన్' రూ. 300 కోట్లు, సూర్యతో చేసిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ. 260 కోట్ల వసూళ్లను సాధించాయి. ఇటీవల నివిన్ పాలీతో కలసి నటించిన 'బెత్లెహెం కుటుంబ యూనిట్' మలయాళంలో ఏకంగా రూ. 300 కోట్ల గ్రాస్ కలెక్షన్లతో రికార్డు నమోదు చేసింది. ఇలా కేవలం ఐదు సినిమాలతోనే రూ. 1000 కోట్ల మైలురా యిని దాటిన నటిగా మమితా బైజు తమిళ, మల యాళ చిత్రసీమల్లో అత్యంత డిమాండ్ ఉన్న హీరోయిన్‌గా మారిపోయింది.



## 'కదిరి కాళిదాస్'గా మెగాస్టార్ ద్విపాత్రాభినయం?

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా'. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. కాగా, ఈ చిత్రంలో తన పాత్రకు సంబంధించి చిరంజీవి కొన్ని ఆసక్తికర లీక్స్ ఇచ్చారు. ఇటీవల జరిగిన ఒక సినిమా వేడు కలో పాల్గొన్న చిరంజీవి సరదాగా మాట్లాడుతూ తన క్యారెక్టర్ షేడ్స్ బయటపెట్టారు. ఈ చిత్రంలో ఆయన 'కదిరి కాళిదాస్' అలియాస్ 'సత్యం' అనే విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు. పైకి ఆక్వా ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా సాధారణ జీవితం గడిపే వ్యక్తిగా కనిపించినప్పటికీ, ఆయన వెనక ఉన్న అండర్‌వరల్డ్ గ్యాంగ్‌స్టర్ నేపథ్యం 'కదిరి కాళిదాస్' రూపంలో బయటప డనుంద ని సమాచారం. ఈ చిత్రంలో తండ్రీ కూతుళ్ల మధ్య వచ్చే బలమైన భావోద్వేగాలు కథకు ప్రధాన ఆత్మగా నిలవనున్నాయి. మలయాళ నటి అనస్వర రాజన్ మెడిసిన్ చదివే 'అమ్ములు' అనే కూతురి పాత్రలో నటిస్తుం డగా, వీరిద్దరి మధ్య ఉండే బాండింగ్ ప్రేక్షకులను కంటతడి పెట్టి స్తుందని సమాచారం.

## 'సమవర్తి' టీజర్ విడుదల..

### 'మహాదేవ్'గా వైల్డ్ అవతార్‌లో సత్యదేవ్

వర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ కథానాయకుడిగా అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ 'సమవర్తి' అధికారిక టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ప్రకృతికి, మానవాళికి మధ్య జరిగే సంఘర్షణ, అడవుల అక్రమ నరికివేత మరియు గిరిజనుల జీవన విధానం వంటి సరికొత్త అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ సినిమాలో సత్యదేవ్ 'మహాదేవ్' అనే రగ్డ్ పాత్రలో కనిపిస్తున్నారు. ఆయన గెటప్, తెలంగాణ యాసలో చెప్పిన డైలాగులు, ముఖ్యంగా "ఈసారి మిస్ అవ్వదు" అనే సంభాషణ ప్రేక్షకు లను విశేషంగా ఆకట్టుకుంటోంది. దట్టమైన అడవుల్లో చిత్రీకరించిన విజువల్స్, చివర్లో పులి ఎంట్రీ సీన్ సినిమాపై ఉత్కంఠను పెంచుతున్నాయి. దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సింజిత్ యర్రమిల్లి సంగీతాన్ని అందిస్తున్నారు. రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది.



## గాయం నుంచి కోలుకుంటున్న ఎన్టీఆర్..

### అక్టోబర్ నుంచి 'డ్రాగన్' నాన్‌స్టాప్ షూటింగ్

**హైదరాబాద్ సెప్టెంబర్ 20 :**

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినే షన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'డ్రాగన్' చిత్రీకరణకు సంబంధించి కీలక అప్‌డేట్ వెలువడింది. ఇటీవల భుజం గాయా నికి ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ చేయించుకుని విశ్రాం తి తీసుకుంటున్న ఎన్టీఆర్, అక్టోబర్ మొదటి వారం నుంచి తిరిగి సెట్స్‌పైకి రానున్నారు. గాయం వల్ల వచ్చిన విరామంలో ఎన్టీఆర్ అవసరం లేని కీలక సన్నివేశాలను దర్శకుడు ప్రశాంత్ నీల్ పూర్తి చేయగా, ఇప్పటివరకు దాదాపు 70 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. అక్టోబర్‌లో ప్రారంభమయ్యే కొత్త షెడ్యూల్ వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు నాన్‌స్టాప్‌గా కొనసాగనుంది. ఈ సుదీర్ఘ షెడ్యూల్‌లోనే 'డ్రాగన్' పార్ట్-2కి సంబంధిం చిన కొన్ని ముఖ్యమైన సీక్వెన్స్‌లను కూడా చిత్రీకరించనున్నారు. ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీకి చెందిన క్రూరమైన హంతకుడు 'లూగర్' పాత్రలో ఎన్టీఆర్ కనిపిస్తుండగా.. అనిల్ కపూర్, బిజూ మీనన్, రుక్మిణి వసంత్ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.





## పెళ్లి తర్వాత సెలెక్టివ్‌గా సీనియర్ హీరోయిన్లు

వివాహం తర్వాత హీరోయిన్లకు అవకాశాలు తగ్గుతాయనే పాత భావనను తుడిచిపెడుతూ దక్షిణాది సీనియర్ కథానాయికలు కెరీర్‌లో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నారు. పెళ్లి తర్వాత కేవలం సినిమాల సంఖ్య కంటే కంటెంట్ మరియు పాత్ర ప్రాధాన్యతకే మొగ్గు చూపుతూ అత్యంత జాగ్రత్తగా కథలను ఎంపిక చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సమంత 'మా ఇంటి బంగారంతో' పవర్‌ఫుల్ కమ్‌బ్యాక్ ఇవ్వగా, రష్మిక మందన్న 18వ శతాబ్దపు నేపథ్యంతో వస్తున్న 'రణబాలి' చిత్రంలో గృహిణిగా కనిపించనున్నారు. అంతేకాకుండా 'మైసా' చిత్రంతో పాటు ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్‌లో ప్రతిష్ఠాత్మక పాత్రకు రష్మిక ఎంపికయ్యారు. మరోవైపు నయనతార కథానాయిక ప్రాధాన్యమున్న 'రక్కయ్', 'మహాశక్తి' చిత్రాలతో బిజీగా ఉండగా, కీర్తి సురేష్ 'రౌడీ జనార్ధన'తో పాటు వెంకటేష్ కాంబినేషన్‌లో జనవరి 12న విడుదలయ్యే చిత్రంలో నటిస్తున్నారు. ఇలా సీనియర్ ముద్దుగుమ్మలంతా వైవిధ్యమైన కథలతో బాక్సాఫీస్ వద్ద తమ ప్రాభవాన్ని చాటుకుంటున్నారు.